# 5.3.1

# Awards and Certificates

# AY 2017-2022

# పవర్ లిఫ్టింగ్‌లో బంగారు పతకం

**కాజీపేట టౌన్, న్యూస్‌టుడే:** వరంగల్ అర్బన్ జిల్లా కాజీపేటకు చెందిన గాడిపల్లి అలేఖ్యప్రియ రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ సీనియర్ విభాగంలో తలపడి బంగారు పతకం కైవసం చేసుకుంది. హైదరాబాద్ లాల్‌బహదూర్ కళాశాల మైదానంలో జులై 14, 15వ తేదీల్లో నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర 5వ అంతర్ జిల్లా పవర్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ (పురుష, మహిళల)పోటీల్లో అలేఖ్యప్రియ 80 నుంచి 225 కిలోల బరువులు ఎత్తి పురుషులకు తీసిపోని విధంగా మొదటి స్థానంలో నిలిచింది. అత్యుత్తమ ప్రతిభను కనబర్చిన అలేఖ్యప్రియకు రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.శంకర్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి ఎం.నాగరాజు బంగారు పతకం, ప్రశంసాపత్రం అందజేసి అభినందించారు. జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని జిల్లా, రాష్ట్ర కీర్తిప్రతిష్ఠలు పెంచేలా మరింతగా కష్టపడాలని వారు ఆమెకు సూచించారు. హన్మకొండలోని వాగ్దేవి కళాశాలలో ఫార్మాడీ నాలుగో సంవత్సరం చదువుతున్న అలేఖ్యప్రియ తండ్రి రవీందర్ మడికొండలోని సిటీ పోలీస్ ట్రైనింగ్ కళాశాల వైస్ ప్రిన్సిపల్‌గా పని చేస్తున్నారు. పద్నాలుగేళ్ల తర్వాత వరంగల్ జిల్లాకు పవర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం లభించడం గర్వకారణమని క్రీడా నిపుణులు హర్షం వ్యక్తం చేశారు.



బంగారు పతకం, ప్రశంసాపత్రం అందుకుంటున్న అలేఖ్యప్రియ




**State level weight lifting (Gold medal) First Place**



Vaagdevi College of Pharmacy, Ramnagar, Hanamkonda

*Principal*
Vaagdevi College of Pharmacy
Hanamkonda, Warangal-506 001